# వైద్యో నారాయణో హరిః

## — గుమ్మా ప్రసాదరావు

నా భార్య పద్మ దొడ్డమ్మ చిన్న కూతురి పెళ్ళికని మేం బొబ్బిలి వచ్చాం. పెళ్లి అయిపోయింది. చుట్టాలూ పక్కాలూ తమ తమ నెలవులకు వెళ్ళిపోతున్నారు. రాయపూర్ వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రాత్రి రెండు గంటలకుంది. దానిలో మా రిజర్వేషన్లు అయ్యాయి. కాకతాళీయంగా ఆ పెళ్ళికి మగపెళ్ళి వారి తరవున నారాయణరావు కూడా భార్య సమేతంగా వచ్చాడు. పద్మకు అతని భార్య సరళకు ముందునుంచి పరిచయం వుంది. గత వేసవిలో వాళ్ళు మా ఇంటికి వచ్చారు.

ఎలిమెంటరీ స్కూలు నుంచి ఇంటరు వరకు నేనూ నారాయణ కలిసే చదివేం. ఇంటరులో మేం మావూరిలో ఒకరూం అద్దెకు తీసుకుని వుండేవాళ్ళం.

వాళ్ళుకూడా మర్నాడు ఉదయాన్నే వెళ్ళిపోతున్నారు. నిజానికి వాళ్ళు సాయంకాలమే వెళ్ళిపోవలసింది. పద్మ బలవంతం మీద వుండిపోయారు.

కొంచెం చల్లబడిన తరువాత మేం నలుగురం వేణుగోపాలస్వామి వారి ఆలయానికి వెళ్ళేం. దైవదర్శనాంతరం బయట మంటపం మీద కూర్చొని మాట్లాడుకుంటున్నాం. ఇంతలో మాపాప శైలజ బెలూన్ కావాలంటూ మారాం చెయ్యడం మొదలెట్టింది. నారాయణ అంతకు పూర్వమే "హరీ! నీకోరిక మేర మేంఉండిపోయాం. అందువలన మాకు సినిమా చూపించాలి" అన్నాడు.

ఈ పెళ్ళికి మాకు బాగానే ఖర్చు అయింది. నలుగురు మనుషులు సినిమా చూడాలంటే కనీసం అరవై, డబ్బై రూపాయలవుతుంది. నాదగ్గర దారి ఖర్చులకు సరిపడావుంది. నాకు వీలుకాదన్నా వాడు పట్టువిడవడం లేదు.

శైలజకు బెలూన్ కొనాలన్న మిషమీద రోడ్డు మీదకు వచ్చాను.

"హలో హరీ!" అంటూ నాభుజం మీద చెయివేసి ఎవరో పిలిచారు.

ఈ క్రొత్త ప్రదేశంలో నాకు తెలిసినవారు ఎవరా అని ఆశ్చర్యపోతు వెనుతిరిగి చూసాను.

లావుగా బొద్దు మీసాలతో వున్న అతనెవరో నాకు గుర్తు రాలేదు.

ఇలా కొత్త వాళ్ళను కలసి పరిచయం కల్పించుకొని మోసంచేసే వాళ్ళు వుంటారని వార్తా పత్రికల్లో అప్పుడప్పుడు చూస్తూనే వుంటానేమో అతను ఆ బాపతు మనిషే అనిపించాడు. నాకు తెలిసినంతమట్టుకు ఆ చుట్టుపక్కల వూర్లలో నాకు పరిచయం వున్నవాళ్ళులేరు.

"క్షమించండి, మీరెవరో నేను గుర్తు పట్టలేకపోతున్నాను" అన్నాను.

"ఇంతకూ నువ్వు... మీరు హరిగారేనా?".

"ఔను, నేను హరినే. కాని మీరెవరో నాకు తెలియదు. ఒకే పేరున్నవాళ్ళు చాలామంది వుంటారు. నేను మీ హరిని కాకపోవచ్చు" అన్నాను. అతనితో మాటలు పెంచు కోవడం ఇష్టంలేక ఒక్క అడుగు ముందుకు వేసాను.

"నన్ను పోల్చుకోలేదా? ఆరేళ్ళు వెనక్కువెళ్ళు. బహుశా నేనెవరైంది మీకు తెలుస్తుంది".

అప్రయత్నంగానే నేను ఆరేళ్ళు వెనక్కు వెళ్ళాను.

అప్పుడు నేను ఇంటరు చదువుతున్నాను. కాలేజీ లోన బయట చాలామందితో పరిచయాలు వుండేవి. అయితే ఇతను ఎవరు?.

"హరీ! నన్నింకా గుర్తు పట్టలేదంటే నువ్వు జీవితంలో చాలా ముందుకి వెళ్ళిపోయావన్నమాట. పిల్లలా?"


"ఔను ఒకపాప శైలజ" అన్నాను.

"నాకు గుర్తుంది. నువ్వు నీ పెళ్ళి శుభలేఖ నాకు పంపించావు. పోస్టలువాళ్ళు పట్టువిడవని విక్రమార్కుడిలా నా అడ్రసు సాధించి చివరకు నాకు ఆ శుభలేఖ అందించారు. విజయవాడ, బెంగుళూరు, నాగపూరు చివరకు బెనారస్‌లో నాకా శుభలేఖ అందింది. కవరు నిండా పోస్టలు ముద్రలే".


అప్పటికి అతనేవరో నాకు గుర్తు రాలేదు.

"అయితే మీరు నా పెళ్లికి వచ్చారా? లేదా శుభాకాంక్షల టెలిగ్రాం పంపేరా?"

"అయ్యో! అప్పటికి నీకో పాప అంటే శైలజ పుట్టే వుంటుంది. లేదా నీభార్య కడుపులో వుండి వుంటుంది. అందువలన ఆ రెండూచేయలేదు" అన్నాడు నవ్వుతూ.









## వేలిముద్రలు-బి.పి

బ్లడ్ ప్రెషర్‌కి వేలిముద్రలకి సంబంధం వుందని ఇటీవల 'ది బ్రిటిష్ మెడికల్ జర్నల్'లో ఓడాక్టర్ వ్యాసాన్ని ప్రచురించారు. వేలిముద్రలు స్థూలంగా మూడు రకాలు. హోర్ల్స్‌టాప్, ఆర్క్‌లు, ఎడం చేతిలో కనీసం మూడు హోరల్స్ వుంటే వాళ్ళకి బి.పి వ్యాధి తప్పనిసరిగా వస్తుంది. అదే అయిదు వేళ్లకి హోరల్స్‌వుంటే బి.పి రాదు అని ఒక స్టడీలో తేలిందట.

—యం.కావ్య










అతని మాటలు వింటూవుంటే అప్పుడు నాకు ఇతను వైద్య అయివుంటాడేమోనని తట్టింది. ఇలా మాట్లాడే స్వభావం అతనిది కాక మరెవరిది? వైద్యకు విజయవాడ అడ్రసుకే శుభలేఖ పంపాను.

"నువ్వు వైద్యవా?" అన్నాను.

"రక్షించావు. ఇప్పటికైనా గుర్తించేవు. నేను గోవిందవామన వైద్యనే" అన్నాడు.

నారాయణతోపాటు వైద్యకూడా రమారమి ఏడవర్దం మారూంలోనే వున్నాడు.

తనా ఏడు ఇంటరులో చేరినట్లు హస్టలులో సీటు దొరకలేదని, బయట కూడా ఎక్కడా రూము దొరకలేదని చెప్పి తనుకూడా మారూంలో జాగా ఇవ్వమన్నాడు.

నేనూ నారాయణ అయితే ఒకేవూరి వాళ్ళం. బాల్యం నుంచి స్నేహితులం మరి వైద్య మాకు పూర్తిగా కొత్తవాడు. అతన్ని మాతోపాటు వుండనివ్వాలా వద్దా అన్నది తేల్చుకోలేకపోయాం. అతను ఆకతాయి వాడైతే అతని వలన మాకూ చెడ్డ పేరు వస్తుంది. నారాయణకు సదభిప్రాయం కలిగిందో లేక ఇంటి అద్దెకలసివస్తుందనో వైద్యను మాతోపాటు రూంలో వుండడానికి అతను అంగీకరించాడు.

మంచి మార్కులు సంపాందించాలన్న అభిలాషతో నేనూ, నారాయణ తెగచదివేవాళ్ళం. వైద్య మాత్రం చదువుపట్ల అశ్రద్ద చూపిస్తున్నాడని ఇలాగైతే అతను పరీక్షపాసవడని అనుకోవడమేకాదు అతడ్ని వీలైనన్ని మార్లు మందలించాం కూడాను.

చదువుపట్ల వైద్య శ్రద్ధ చూపించక పోయినా, కాలేజీలో అన్ని పిరియడ్లకు రాకపోయినా డిబేట్లలో తప్పక పాల్గొనేవాడు. చర్చ అంశం ఏదైనా అతను ప్రతి పక్షంగానే వాదించేవాడు. మాటవరసకు వరకట్న సమస్యమీద ఒక మారు చర్చ జరిగింది. విద్యార్థులందరు వరకట్నం సాంఘిక దురాచారం అంటూనే వాదించారు. వైద్య ఒక్కడే వరకట్నాని సమర్ధిస్తూ ప్రసంగించాడు. న్యాయ నిర్ణేతలు అతనికే ప్రధమ బహుమతిని ఇచ్చారు, అతని వాగ్దటిమ అలాంటిది.

వైద్య తరచు సినిమాలకు వెళ్ళేవాడు. వాడలా సినిమాలకు వెళ్తూవుంటే మాకు మంటగా వుండేది. ఈర్ష్యవలన కాదు, తాచెడ్డకోతి వ నమెల్లా చెరుస్తుంది అంటారు. అలా వాడితో సహవాసంవలన మేంకూడా చదువుపట్ల నిర్లక్ష్యం చేస్తామేమో అనే భయం వుండేది. వైద్య ఏనాడు తన స్వంత డబ్బులతో సినిమాకు వేళ్ళేవాడు కాదు. అతని బలవంతం మీద నేనూ నారాయణా కూడా ఆ సంవత్సరం అయిదారు సినిమాలు చూసాం. వైద్య తెలివిని శ్లాఘించకుండా వుండలేం. అతడిది భస్మాసుర హస్తం. పరిచయస్తులు అయినా కాకున్నా ఇతరుల డబ్బుతో సినిమాలు చూడడం అతని హాబీ.

ఇంటరు పరీక్ష ఫలితాలు తెలిసిన రోజున మేం ఆశ్చర్యపోయాం. ఏడాదంతా శ్రద్దగా చదివిన మాకు సెకెండు డివిజను రాగా వైద్యకు ఫస్టు డివిజను వచ్చింది.

"హరీ మనం ఏం ఎంజాయ్ చేసినా అది విద్యార్థి దశలోనేరా" అనేవాడు వాడు.

ఈ రోజున ఆ వైద్యను ఇలా కలుస్తానని కలలోనైనా అనుకోలేదు. నారాయణకూడా ఇక్కడే వున్నాడంటూ వాడితో చెప్తే వాడు సంతోషించాడు.

శైలజ బెలూన్ సంగతి మరచిపోయి ఆలయ మంటపం దగ్గరకు వచ్చాం.

నారాయణ నాకంటే నయమే వైద్యను చూడగానే గుర్తు పట్టగలిగేడు. హలో వైద్యా!" అంటూ అప్యాయంగా కౌగలించుకున్నాడు.

"ఈ రోజు చాలా సుదినంరా. కొత్త ప్రాంతంలో తెలసిన ముఖాలు కనిపిస్తాయా అని కాళ్ళు అరిగిపోయేలా తిరుగుతున్నాను. మీరిద్దరూ కనిపించారు. నాకెంత సంతోషంగా వుందో చెప్పలేనురా" అన్నాడు.

వాడికేకాదు మాకు సంతోషంగా వుంది. పద్మను సరళను అతనికి పరిచయం చేసాం. నా భార్యను చెల్లెమ్మా అని, నారాయణ భార్యను వదిన అంటూ అప్యాయంగా పలకరించాడు.

"నారాయణా! చాల్లాకాలం తరువాత అనుకోకుండా కలిసాం. మా అందరికి నువ్వు సినిమా చూపించాలి. మా అందరికంటే నువ్వే పెద్దవాడివి"

నారాయణ గొంతులో పచ్చివెలక్కాయ పడింది. బహుశా వాడికి డబ్బుకి కటకటలాగుంది. అందుకే సినిమా చూపించమని నన్నడిగేడు.

"వెళ్ళడానికేం హరికి కుదరదంటున్నాడు." వెపం నామీద వేసి తప్పకోచూసాడు నారాయణ.

నిజానికి డబ్బులు నా చేతివి తేగలకపోతే సిని

మాకు వెళ్ళడానికి నాకు అభ్యంతరంలేదు. "మనం ముగ్గురం చాలా రోజుల తరువాత కలిసాం. మీ ఆనందాన్ని నేనెందుకు పాడు చెయ్యాలి. నేనూ పద్మ వస్తాముగా" అన్నాను.

నారాయణకు గుండెలో గుబేలు మంది. అయితే నారాయణ నాకంటే చాలా తెలివైనవాడు.

"వైద్యా! ఆరోజులు నీకు గుర్తున్నాయిగా! మన డబ్బులతో సినిమా చూస్తే గొప్పేముందిరా. పై వాళ్ళ డబ్బులతో సినిమా చూడ్డంలో థ్రిల్లువుంది అనేవాడివి. అందువలన మన ముగ్గురిలో ఎవరి డబ్బుకాకపోతేనే నేను సినిమాకు వస్తాను నీతో" అన్నాడు.

వైద్య తనకిదో పరీక్ష అనుకున్నాడు.

"ఆరోజులు వేరు. ఇప్పుడది సాధ్యమా? పైగా ఈ వూరు పరికొత్త. టైము కూడాలేదు." అన్నాడు. "నారాయణ! పోనీ నువ్వు అన్నట్లు నేను మన ఏ ఒక్కరి డబ్బులతోనూకాకుండా సినిమా చూపిస్తాను. అయితే నువ్వు పది రూపాయలు ముందుగా ఖర్చు చేయాలి" అన్నాడు.

"పదిరూపాయలా? అదెంత భాగ్యం."

"చెల్లెమ్మా! నువ్వు వదినా ఇక్కడే వుండండి. మేం పదినిముషాల్లో వస్తాం" అంటూ మా ఇద్దరిని తీసుకొని రోడ్డు మీదకొచ్చాడు.

కొంతదూరంలో డా.పెదవీర్రాజు ఎం.బి.బి.ఎస్ అన్న బోర్డు వున్న గుమ్మం దగ్గర ఆగి "నారాయణ!మనం ఇప్పుడు డాక్టరు గారిని కలుస్తున్నాం. నేనే మాట్లాడతాను. అయితే నీవు పెదవి విప్పవలసి వస్తే ఒళ్ళు దగ్గర పెట్టకొని సమాధానాలియ్యి" అన్నాడు వైద్య.

"డాక్టరుగారు ఇతను నామిత్రుడు. రెండు గంటలనుంచి కడుపునొప్పితో బాధ పడుతున్నాడు." అంటూ నారాయణను చూపించాడు.

డాక్టరు నారాయణను పరీక్షచేసి "మామూలు నొప్పే. మధ్యాహ్నం తిన్నది అరిగినట్లులేదు. నేను మందులు రాసిస్తాను. వాడండి. రేపటికల్లా నయమౌతుంది" అన్నాడు.

డాక్టరు రాసిన ప్రిస్క్రిప్షను తీసుకుని "నారాయణ డాక్టరు గారి ఫీజు పదిరూపాయలు నువ్విస్తావా నేనివ్వనా?' ' అని అడిగాడు వైద్య.

నారాయణ మారుమాట్లాడకుండా పది రూపాయలిచ్చాడు.

"డాక్టరుగారు! మరేం భయంలేదా?" అని వైద్య మరోమారు అడిగాడు.

"వైద్యా! నాకేం అర్థంకావ డంలేదు. ఈ చీటీలో రాసిన మందులు కొనాలంటావా?" నారాయణ కోపంగా అడిగాడు.

"పదండి సినిమాకు వేళ అయిపోతున్నది." మా వాళ్ళను ఎక్కడ వదిలివచ్చామొ అక్కడికి వచ్చాం.

అక్కడికి పదడుగుల దూరంలోనే టాకీసువుంది. వైద్య మమ్మల్ని తీసుకుని నేరుగా మేనేజరు ఛాంబరులోనికి నడిచాడు.

"మూర్తిగారు వీరు డాక్టరు పెదవీర్రాజు గారి తమ్ముడు, మరదలు" అంటూ మమ్మల్ని పరిచయంచేసాడు. "వీరు బొంబాయిలో వుంటున్నారు. వీళ్ళిద్దరూ అతని మిత్రుడూ, భార్య డాక్టరు గారు మీకీ చీటీ ఇవ్వమన్నారు. అతనికి వీరితోపాటు సినిమా చూసే తీరిక లేదు. అందుకే డాక్టరుగారు రాలేదు" అంటూ తన చేతిలోని చీటీ ఇచ్చాడు.

"అలాగా! రండి" అంటూ మమ్మల్ని బాక్సులో కూర్చుండబెట్టి కూల్‌డ్రింక్స్ తెప్పించాడు మేనేజరు.

మందు చీటీ చూసి ఆ మేనేజరు ఎలా మోసపోయాడు?

మా సందేహం అర్థంచేసుకున్న వైద్య "ఒరే దద్దమ్మల్లారా! డాక్టరు రాసిన చీటీని కెమిస్టు, డ్రగ్గిష్టు తప్ప వేరొకరు చదవలేరు. మేనేజరు మాత్రం చదవగలడా? అందుకే నేనేమన్నానో అదే యదార్థమనుకున్నాడు. పదిరూపాయల మదుపుతో మనమీ సినిమా ఫ్రీగా చూస్తున్నాము" అన్నాడు.

"మరెంతో పరిచయం వున్నవాడిలా మేనేజర్ని మూర్తిగారు అంటూ ఎలా పలకరించావు? నీకు ఈ ఊరు కొత్తే అన్నావుగా?"

"అదా నీసందేహం. చాలా పెద్ద సందేహమే!" అన్నాడు నవ్వుతూ.

"దాటేయకు హరి అడిగినదానికి సమాధానం చెప్పు. నీకు ఈ వూరు కొత్తకాదు. మూర్తిగారితో నీకు పరిచయం వుంది" అన్నాడు నారాయణ.

"మీరు పొరపాటు పడుతున్నారు. మేనేజరు గదిముందు సత్యనారాయణ మూర్తి మేనేజరు అన్న బోర్డు వుంది తాటికాయంత అక్షరాలతో" అన్నాడు వైద్య.



## మరోసారి ప్రాణంఇచ్చిన తల్లి

ఫిబ్రవరి 10, 1988న టెక్సాస్‌కి చెందినవన టెరెసా స్మిత్‌కి, జాన్‌కి ఓ కూతురు పుట్టింది. అలిస్సాకి మూడవ నెలలో ఓ అరుదైన రోగం వుందని డాక్టర్లు చెప్పారు. ఆ పాపకున్న లివర్ పని చేయడం లేదు. మరికొన్ని వారాల్లో మరణం తథ్యం అని చెప్పారు.

1989లో ఆ డాక్టర్లు చెప్పారు. ఓ కొత్తరకం సర్జరి సఫలితాల నిస్తోందని, తల్లి లివర్‌లోంచి గుప్పెడు భాగం తీసి అలిస్సాకి ట్రాన్స్‌ప్లాంట్ చేస్తే ఆ పాప బతకొచ్చని,....

'లివరేకాదు హృదయంలోని భాగం అయినా నేనివ్వడానికి సిద్ధం' వెంటనే చెప్పింది టెరెస్సా

తల్లీ కూతుళ్లిద్దరికీ 14 గంటలు ఆపరేషన్ చేశారు. 27 నవంబర్ 1989 యూనివర్సిటీ ఆఫ్ షికాగో మెడికల్ సెంటర్‌లో. అది విజయవంతం అయింది. ఇప్పుడు అలిస్సా వయసు 7. అందరు పిల్లల్లాగే స్కూల్‌కు వెళుతోంది.

—యం.ఊహ

